సురబల్లి కషాయం

(ప్రశస్తమైన రక్తశుద్ధి కారిణి)

పీరపీంచిన రక్తమును చైతన్యపరచి పండుములకు, ఎముకలకు, పరములకు పుష్టి నిచ్చును.

మొండివైన చర్మ వ్యాధులు, లొబ్బులు, గండమాల వ్యాధి, కీళ్ల వాతము, వ్రణములు వగైరాలకు తప్పకుండ పనిచేయు చికిత్స. లివరును చక్కబరచును. బలమును, నిత్యవను తిగి చేకూర్చును. అన్ని వాతావరణములలోను వచ్చునైన రోగ నివారిణి.

సురబల్లి కషాయం

1878 నుంచి తయారు చేయబడుచున్నది.

సి. కె. సేన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,

జుబాకుసుమ్ హౌస్,
34, చిత్తరంజన్ ఎవెన్యూ,
కలకత్తా-12

ఆంధ్రకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీపతి మెడికల్ కన్‌సరన్,
టౌన్ రోడ్డు, తెనాలి.

ఆయిల్ ఇంజన్లు

5 హా. ప. నుంచి 10/12 హా. ప. వరకు, ఎలెక్ట్రిక్ మోటార్లు, సింగిల్ ఫేజ్, 1/4 హా. ప. నుంచి 3/4 హా. ప. వరకు అండ్ త్రీ ఫేజ్ 2 హా. ప. నుంచి 10 హా. ప. వరకు, స్టార్టర్లు, స్పేర్సులు, అండ్ కేబిల్సు.

మాహార్జీ డబుల్ ఎండెడ్ టూల్ గ్రైండర్స్, బెంచ్ అండ్ పెడెస్టల్ డ్రిల్స్ ఆయిల్ ఇంజన్ పంపుసెట్లు, ఎలెక్ట్రిక్ మోటార్ పంపుసెట్లు, వ్యవసాయ పనులకు, గృహములకు పంపు సెట్లు, ప్రెజర్ టాంకులు వాటర్ పిట్టలు.

వివరములకు:

విక్రమ ఇంజనీరింగ్ కం.,
(ఏజన్సీస్)
పి. బి. నం. 909,
అడయార్, మద్రాసు—20.
(హెడ్ ఆఫీసు)
1/11, ఎర్రబాలు వెట్టి వీధి, మద్రాసు—1
(సి. టి. ఫోన్ లిం.)
బ్రాంచ్: బాలిహార్ రోడ్డు, తెప్పకులం పి. ఓ.
తిరువిరావల్లి.
(త్రిచి బ్రాంచ్)

వాచీలు డిగుమతి నిషేధింపబడినందున—

ఆసియా వాచ్ కంపెనీలు మూయబడ్డవి. మా వద్ద కొద్దిమంది స్టాకేవున్నది. ఒక వ్యక్తి నుంచి 3 వాచీలు కంటే ఎక్కువ అర్డరు తీసుకోనము. ఇతర కంపెనీలు 3 రెట్లు ధరలు పెంచినా, మేము ఈ వాచీలను అతి తక్కువ ధరకు అమ్ముతున్నాము. ఒక్కొక్క వాచీ ఖైదు సరిగా చూపుతుంది. పేరొందిన ఫ్యాక్టరీలో చేయబడింది. ఒక్కొక్కదానికి 5 సంవత్సరములు గ్యారంటీ.

బ్యాక్‌పీస్ అలారం 30/-
సుపీరియర్ 35/-

రైల్వే పాకెట్‌వాచి. రైల్వేవారిచే వాడబడి ప్రశంసింపబడింది.
ధర 25/-
సుపీరియర్ 28/-

No. 745 Size 10½
FLAT SHAPE WRIST WATCH
5 రోజర్ జాయల్ మూమెంటు 35/-
15 జాయల్ లాంజిన్ తయారి 45/-

No. 746 Size 10½
WATER PROOF
15 జా. వాటర్‌ప్రూఫ్ 55/-
17 జా. వాటర్‌ప్రూఫ్ 60/-
17 జా. కాలెండర్ వాటర్ ప్రూఫ్ 70/-
21 జా. వాటర్‌ప్రూఫ్ 65/-

No. 747 Size 7½
15 జా. రోల్డ్‌గోల్డ్ కేసు 52/-
17 జా. రో. గో. 20 వెల్వెట్ కేస్ 65/-
పోస్టేజి అండ్ పాకింగు అదనం.

PIONEER WATCH CO.
Post Box No. 11428, Calcutta-5.

బాల్లి
మేడ మచ్చలు
వగైరా చర్మ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
వివరములకు కేటలాగు ఉచితము
జయరామ్ & కో (రిజిష్టర్డు)
పసలపూడి (తణుకు) రామచంద్రపురం
మా. గో. జిల్లా.

సాహిత్య గోష్ఠి

ధర్మపాల విజయ కావ్యం

ధర్మపాల విజయమనే ఈ కావ్యమును పారమార్థాభిమానులగు గుడివాడ వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీ తెనాలి అంజనేయులుగారు సంపాదించినారు. వారి జీవిత కాలంలోనే వారి కావ్యాన్ని అచ్చు వేయించి తెలుగు వారికి సమర్పించ వలెనని కొన్నారు. కాని, ధనాభావంవల్ల ఆ పని వెనకేరనది కాదు. వారి కుమారుడు తండ్రి వాంఛను నెరవేర్చడానికి పూనుకొని, తన్నిరి త్రాభిమానులగు శ్రీ పాతకమూరి సుబ్రహ్మణ్యంగారి ద్వారా ధనం సేకరించి ఇప్పుడీ కావ్యాన్ని ముద్రింపవ ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంలో గ్రంథాన్ని లేఖకాది ప్రమాదాలు లేకుండ సవరించే భారం వారిరువురూ నా మీద వుంచినారు. నాకికి గానీ, నాకు గానీ లభించిన ప్రతి మాత్రం ఒక్కటే. ఇంక ఒకటో రెండు ప్రతులు లభించినట్లయితే, సంస్కరణ కార్యం మిక్కిలి తేలికగా వుంటుంది. ఈ వ్యామం చదివినమీదట సాహిత్యాభిమానం కలవారైనా, వారి వద్ద ఈ కావ్యం ప్రతి ప్రతి వున్నట్లయితే, దయయుంచి నాకు తెలిపి ఈ పుణ్యమానికి తోడ్పడుతారని ప్రార్థిస్తున్నాను.

ఈ ధర్మపాల విజయమే ద్విపద రూపంగా వున్న కావ్యం వొకటి జగిత్యాల వాస్తవ్యులు శ్రీ యస్. సాంబయ్య శాస్త్రి (బి. ఏ. బి. ఇడి.) గారు నాకు పంపినారు. ద్విపద — పద్య కావ్యాలు

శ్రీ
కొండూరు
వీరరాఘవాచార్యులు

రెండింటిలోను కథ ఒకటేవిధంగా వున్నది. కాని పద్యకావ్య సంస్కరణకు ద్విపద కావ్యం ఎలా వనికి వస్తుంది? ఈ ప్రస్తుత గ్రంథానికి మూలం నువర్ణ ఋషి గోత్రజుడైన గోకవరపు చంద్రశేఖర కవి వ్రాసిన గద్యకావ్యమని కవియే తన కావ్యంలో పేర్కొన్నాడు. ఆ గ్రంథం కూడా దొరకలేదు. ఈ కావ్యేతివృత్తాన్నే కీర్తి శేషులు శ్రీ బలభద్రకోటయ్యగారు "కంచరితల" అనే పేరితో నవలగా వ్రాసినారని మిత్రులు శ్రీ పులికొండ సర్వబ్రహ్మకవిగారు చెప్పినారు. గద్య—పద్య—నవలాత్మకాలైన ఈ గ్రంథాలు ఏ సారస్వతాభిమానుల వద్ద వున్నా వారు సాహిత్యాభ్యుదయ కాంక్షతో నాకు తెలియజేస్తారని సాదరంగా ప్రార్థిస్తున్నాను. ఈ పీఠిక కథావస్తువు గద్యలోను, పద్యంలోను, ద్విపదలోను వ్రాయబడడమే గాక, విశేషించి నవలగా గూడ తీర్చబడ్డదంటే ఆ కావ్యవస్తువు గొప్పదనమూ, వశిష్ఠి వెల్లడి అవుతున్నది. అందుకే ఈ కావ్యం

భావించుచున్నాను

ఈ కావ్యకర్త బొమ్మకంటి ప్రభాకరకవి అనే వైదిక బ్రాహ్మణుడు. ఇతని తాత కృష్ణాజిల్లావారే, తండ్రి పాలపిశాయ్యదూ ఇద్దరూ కూడా దొడ్డ పండితులనీ, శంకరార్యోక్త వేత్తలనీ కవి చెప్తున్నాడు. ప్రయాగ వృసిలుకాకి కూతురైన మబ్బుమాంబ యీతని తల్లియట. దీన్ని బట్టి కవిగారి తలిదండ్రుల వంశములు రెండూ పాండిత్య ప్రతిభలు కలవనే తెలుస్తున్నది.

తాను యజుశ్శాఖీయుడ ననీ, పారిజాత గోత్రోద్భవుడనని చెప్పుకొన్న ఈ కవి తన దేశకాలములను గూర్చి రహస్యంగానూ సూచించలేదు. ఈ వ్యాసం చదివిన పిమ్మట కవిగారి బంధువర్గంవారు ఎవరైనా వుంటే, కవి దేశకాలాది విశేషాలను తెలియజేస్తే, వారికి మిక్కిలి కృతజ్ఞుణ్ణి.

కథా నిర్మాణంలోను, కవిత్వంలోను కవి కొంతవరకు దక్కుడే అని ఈ కావ్యం వల్ల తెలుస్తున్నది. కావ్యాన్ని పదునెనిమిది వర్ణనలతో కాకపోయినా సాధ్యమైనంతవరకు అవసరమైన కొన్ని వర్ణనలతో మనోహరం చేసినా ఓ కవి. కావ్య కథా వస్తువు వారి రచనకంగా కనబడుతున్నది. పల్లాటి వీరచరిత్రను దృష్టిలో పెట్టుకొని ఈ కవి ఈ "కాంస్యకార వీర చరిత్ర"ను ధర్మపాల విజయమనే పేరితో వ్రాసివుండవచ్చును. కావ్యంలోని కథ సంగ్రహంగా ఇది:

కథా సంగ్రహం

మాళవ దేశములో కళ్యాణపురం ఒక సుప్రసిద్ధ నగరం. ఆ నగరంలో వేలాది విద్వల లోను, శిల్పకర్మల లోను నిపుణులైన విశ్వకర్మ వంశీయులు పెక్కురున్నారు. వారిలో డెబ్బదియారిండ్లవారు కంచునని చేసేవారు. కులాన్నిబట్టి వీరు సౌనగాది గోత్రజులగు విశ్వకర్మ బ్రాహ్మణులైనా, ప్రధాన వృత్తిని బట్టి కాంస్యకారులు. తదితర శిల్పకర్మలలో గూడా వీరు పంచి ప్రగల్భులే. ధర్మపాలు డా నగరములోని శిల్పాచార్యులందరికీ నాయకుడు. అతడు మహావేద వేదాంగవేత్త, మహా శిల్పి, శివభక్తుడూను. మంత్రశాస్త్రంలోను, దేవతా వశీకరణం లోను, శీలసదాచార సంపత్తిలోను ఆసమానుడైన ఈ ధర్మపాలుడే కావ్యానికి నాయకుడు. ఇతనికి భద్రసేనుడు, రుద్రసేనుడు, ఇంద్రసేనుడు, సుసేనుడు అని నలుగురు పుత్రులు. వారూ గూడా తండ్రికి తగిన కొమరాళ్లే. ధర్మపాలుడు పవుత్రుడై తోడి కాంస్యకారులతో గూడా దేశదేశాంతరాలకు వెళ్లి కాంస్య వస్తువులను విక్రయించే ఆచారం వున్నది. ఒకసారి వీరు కాశీ నగరానికి వెళ్లి వస్తు విక్రయం చేస్తూవుంటారు. హఠాత్తుగా ఒకనాడు కాంచీనగర నివాసుడైన శంకరాచార్యుడు శిల్పుల "మణిగ"కు రావడం తటస్థింపస్తుంది. ధర్మపాలుడు దా యతీశ్వరుని సత్కరించిన పిమ్మట, ఆయన వీరిలో కొత్త శిల్ప వస్తువుల సౌందర్యానికి ముగ్ధుడై వారి నొక సారి కంచికి వ్యాపారార్థమై రావలసినదనీ, అక్కడ ఇలాంటి శిల్పవస్తు రచన లేదనీ, కంచిని పాలించే చోళాంగ భూపాలుడు గూడా చాలా మంచివాడు గనుక శిల్పులైన మిమ్ము బాగా సత్కరిస్తాడనీ వారికి ప్రలోభన కలిగిస్తాడు. ధర్మపాలాదులు సరే అని ఒప్పుకొంటారు.

శంకరాదిష్టులైన ఈ శిల్పాచార్యులు పెద్దకల్యాణపురానికి వచ్చి శిల్ప సుందరులైన నానావిధ వస్తువులను సిద్ధపరచుకొని, సమీపిత పరివారంతో కంచికి ప్రయాణం కడతారు. ధర్మపాలుని ఆజ్ఞ వల్ల సుషేణుడనే నాలుగో కొడుకు మాత్రం గృహత్రాణం కోసం ఇంటి వద్దనే వున్నాడు. తోడనే ఈ శిల్పాచార్యులు ఆంధ్రదేశ ప్రసిద్ధులైన దాక్షారామ, క్షీరారామ, శ్రీశైల, కాళహస్తి, తిరుపత్యాది క్షేత్ర పుణ్యక్షేత్రాల సందర్శనం చేసుకుంటూ కంచికి చేరుకొంటారు. అక్కడ కంచి కామాక్షిని, ఏకామ్రేశ్వరుని, తక్కిన దేవతాకోటిని ఆరాధించి శంకరానుమతితో కామాక్షీ దేవాలయాని కెదురుగనే అంగడి వెల కొల్పి వస్తువిక్రయం చేస్తూ వుంటారు. ఒకేత్తు కంచుకు రెండెత్తుల బంగారం వెల. అయినా, ప్రజానీకం ఆ వస్తువుల పని తనానికి మోహపడి విరివిగా కొంటుంది. ఒకనాడు కంచి రాజైన చోళాంగుని కూతురు 'చూడికుడుతు' అనే సుందరి కామాక్షీ పూజకై సపరివారంగా వచ్చి ఈ వస్తు సమూహం చూచి ఆశ్చర్యపడుతుంది. ఆ వస్తువులలో రెండు నిలువుటద్దాలు ఆమెను పూర్తిగా ఆకర్షించినవి. అవి కొనితెమ్మని వెంటనున్న సుందర సూరన్న మంత్రికి ఆదేశ మిస్తుందామె. సూరన్న అద్దాలను కొనడానికి ప్రయత్నిస్తాడు. ధర్మపాలుడు దర్పణాల వెల చెప్పి కనకాన్ని అంగడిలోనే యిచ్చి వస్తువులు కొనిపోవాలంటాడు. సూరన్నకు కోపం వచ్చి "పరే, ఇంటికి రండి వెల యిప్పిస్తా"నని రుద్రసేనుణ్ణి వెంట తీసికొనిపోయి మళ్లీ తేపు రమ్మని వాయిదా వేస్తాడు. మనస్సులో బాధ పడుతున్నా మంచితనం కోసమని రుద్రసేనుడు మళ్లీ మరునాడు గూడా మంత్రి వద్దకు వెళ్లి ప్రయత్నిస్తాడు. సూరన మంత్రి రాజు వద్ద ఈ సంగతి నంతా చెప్పి, వీరు రెండెత్తుల కనకానికి ఒకెత్తు కంచు ఇచ్చి మన దేశాన్ని దోచుచున్నారనీ, మనను గూడా వెల అడిగినారనీ, వీరి అమ్మకానికి సుంకం ఇవ్వడం లేదనీ చాడీలు చెపుతాడు.

దూరాలోచన లేని రాజు మంత్రి మాటలు విని మహోగ్రుడై రుద్రసేనుని పట్టి బంధించమని ఆజ్ఞ యిస్తాడు. వెంటనే రుద్రసేనుడు తన యోగశక్తిచేత మాయమై పోయినాడు. తరువాత రాజు శిల్పుల నందరినీ పట్టుకొని బంధించి తీసుకరమ్మని భటవర్గాన్ని పంపుతాడు. వారు వచ్చి రాజాజ్ఞను శిల్పులకు తెల్పగా ధర్మపాలు డాశ్చర్యపడ్డాడు. రుద్రసేనుడు దైవశక్తి భరితమైన తూటాకోలతో భటవర్గాన్ని చంపివేస్తాడు. ఈ వృత్తాంతం విన్న రాజు మంత్రులతో చర్చింపగా, వారు శిల్పు లసాధ్య బలులనీ, సైన్యముతో సమాయత్తమై లేగాని వారిని జక్కాడ లేమని చెప్పి ససైన్యంగా యుద్ధానికి సిద్ధమయినారు. ఉభయ పక్షాలవారికీ ఘోర సంగ్రామం జరుగుతుంది. రుద్రసేనాదుల దివ్యాస్త్ర బలం వల్ల, మంత్ర దైవ శక్తుల వల్ల పెక్కుమంది సేనాపతులతో గూడా చోళరాజ సైన్యం వేలమట్టమయినది. రాజు ఆశ్చర్య భరితుడూ, చింతాక్రాంతుడూ అయి శంకర యతిని రప్పించి, సంగతి శంకరుడున్నూ దీర్ఘంగా ఆలోచించి "సత్యంబుగా బల్కిన ప్రాణాపాయంబు నిక్కువంబైనను రుద్రసేనాదుల మాహాత్మ్యంబు భూలోకంబున కొత్తతంబుగా నుండుటకు నిది యొక దైవకారణంబుగా దలంచి...." వారి మంత్ర తంత్ర దేవతా వశీకరణాది ప్రభావముల నుగ్గడించి కడకిట్లన్నాడు:

ఉ. శారికరంబున న్మెగుగు
శూలము, విష్ణువు చేత నొప్పు నా
లీల మ వక్ర, మింద్రుకర
వీపర వజ్రము వారి తూణబల్
కోలకు సాటిగా, వరులు
కుంఠిత లొందురు కేల బూమిన్
గేల ధరింపకున్న నని
గీ టణగింపగ శక్యమో నృపా!"

క. దండమున మనుకులార్యుల
భండన మందున్ జయింప బ్రహ్మాదులకున్
గుండెలు బెదరును మీరలు
చెండాడ దలంప గీడు సిద్ధము సుమ్మీ!"

సీ. శుక్రవారమున నిర్వ్రతులాదండ
మమరంగ యంత్రంబు నందు నునిచి
గురు సర్వ శక్తులం దిరవుగా స్థాపించి
సురుచిర పూజల గరిమ జేసి
మరుసూటి నుద్యాన మంత్ర సంస్కృతి జేసి
తాము ముట్టుదు రిది తథ్య మరయ
సితవారమున దాని జేపట్టగా గోర
రా దినింబున వారి నేదియైన

గీ. సామ మొనరించి యీ సభాస్థలికి బిలువ
వత్సు లొందురు, వారల వధ మొనర్చు
వలయు నిటుగాక మనకును వశము గాదు,
చోళ భూపాల ఒడ్డిసూ సూత్ర మరయ.

శిల్పుల విజయ రహస్యం, వారిని చంపే పుపాయం శంకరయతివల్ల విని రాజు శుక్రవారంనాడు శిల్పుల మహిమ గ్రహించినానని, వారికి లోబడి వారిని సత్కరించి వారి మూల్యము నీయదలిచినానని మంత్రితో కబురంపి ముగ్గురినీ పిలిపిస్తాడు. అపై తన చెంగటకు వచ్చిన రుద్ర సేనాది సోదరత్రయాన్ని సుంకం ఇవ్వవలసినంని బలవంతం చేస్తాడు. వారున్నూ "ఏ దేశపు రాజూ మా వద్ద సుంకం వసూలు చేయలేదు. కంచుకు సుంకం లేదు" అని సుంక మీయ నంగీకరింపరు. అంతటితో సుంక మీయలేదనే నెపంతో వారిని నిర్బంధించి గోపుర ద్వారంలో గొంతు వరకు పాతిపెట్టించి శిరచ్ఛేదం చేయవలసినదని ఆజ్ఞయిస్తాడు. ఆ సందర్భంలో రుద్ర సేనాదులు తమకు దేవి యిచ్చిన వరాన్ని గూర్చి యిలా అనుకొన్నారు—

"మును శక్తి వరము నొసగెను
ఘన భక్తిని వేడ మీదు కంతియులు రిపుల్
సునిశితమగు ఖడ్గంబుల
దునుమగ నిలబడక పృథుని దొలగుదు
రనుచున్.

సీ. సితవార మిది శాస్త్ర సిద్ధాస్త్రములు బన్న
గుదిము గూల్పుము దేవి కుపిత యగుచు
ధరణ కోలలు లేవు తగ శత్రులను గూల్ప
దోర్బలంబిక జూప దున్నరంబు
సర్వ సైన్యమ్ముల శౌర్యమ్మునం గూల్చి
సుంక మా నృపునకు సారిది నొసగ
మునుగొన్న గెలుపెల్ల జయ విరక్తి రీతి
బింకంబు మీరుచే యింక మనకు

గీ. నా మంత్రాలు శిరసులు కంగి ప్రలయ
మింటి తెలెంయిన చెల్లుమీర గాంచి
ధర్మ పాలుండు మిమ్ము అంత్రి అటమ్రొక్క
శాంభవిని వేడి ప్రతిపించు సత్వరముగ.

అపై రుద్రసేను డాగ్రహించి యోగదృష్టిచే సర్వము నెరింగి, "తమ శెగ్గు జేసిన మీరు పాపంబు—చోళాంగదులను శరణువేడిన వారిని రక్షింపగలిగినారని పితకులకు చెపుతుండీ కథ, చోళాంగుడు (బ్రహ్మహత్యా పీడితుడై శరణువేడ ధర్మపాలుడు రక్షిస్తాడు. కావున కథానాయకుని శరణాగతత్రాణ పరాయణతనీది బీజప్రాయమై నది.

అలాగే శంకరయతి కాశిలో ధర్మపాలాదులను గలసికొన్నపుడు—కాంచీపుర మహిమను గీ ఏకామ్రనాథులు కంచిలో చెలిసినవృత్తాంతమునూ పుగ్గడిస్తాడు. భక్తులగు నా శిల్పులకు కాంచీనగర గమనోత్సాహాన్ని కల్పించడానికి ప్రశంసనికి వస్తుంది. అంతేకాక, రాబోవు కథా సందర్భంలో రుద్రసేనాదులను బుసల్పితులను జేయుటకు కామాక్షి కారణం గనుక, ఈ సంకేతమే కులదేవత కాబట్టిది కనుక, తత్ప్రశంస అత్యంతమూ ప్రాముఖ్యముతంగా వున్నది.

అలౌకికయోగాది మహిమలు

చారిత్రకమైన యీ కథలో పురాణ/సహజములైన మహిమలు గూడ కొన్ని వర్ణింపబడినవి. అట్టి సిద్ధులు, మహిమలూ భారతీయ సాహిత్య సహజాలు కూడ గనుక అభిమానికులు అంగీకరించకపోయినా, వాటి విలువ తగ్గదు.

పతంజలి మహర్షి తన యోగశాస్త్రంలో "జన్మౌషధీ మంత్ర తపస్సమాధిజా స్సిద్ధయః" అని దివ్యసిద్ధుల ప్రాదుర్భావ ప్రకారాన్ని వర్ణించినాడు. కనుక యీనాడు మన మా స్థాయిని అందుకోలేకపోయినా, వాటిని తిరస్కరించరాదు కదా. ఈ మహిమలు నిత్య సత్యా లనడానికి నేడు మనకు దర్శనమిస్తూ నిరాహారయై ప్రకాశించే "పెనుమచ్చ మహాయోగినే" ప్రబల నిదర్శనం. ఈ కావ్యంలో శంకరయతి ప్రతిదినమూ గంగా స్నానార్థమై కంచి నుండి కాశికి యోగశక్తితో ఆకాశమార్గం చేసి వచ్చేవాడట. రుద్రసేనుడు అద్దాలమూల్యం కోసం రాజాస్థానానికి పోయి రాజాగ్రహమునకు గురియై యోగశక్తిచే మాయమై పోతాడు. నరుకబడిన భద్రసేనాదుల తలలు ఆకాశ పరిభ్రమిస్తూ ధర్మపాలుడు దేవి ఆజ్ఞచే పిలువగనే వక్షోదరంలోకి వచ్చి వ్రాలును. వారు పునరుజ్జీవితులగుట గూడ దైవశక్తి వల్లనే. ఇంకో విషయం, భద్రసేనాదులు కంచికి ప్రయాణ మయ్యేటప్పుడు పతివ్రతలైన వారి భార్యలు చింతాక్రాంతులు కాగా, వారు పేరటిలోని చండిక వృక్షత్రయాన్ని తమకు మారుగా పూజించవలసినదనీ అని శోభాయమానంగా వున్నంతకాలం తాము సుఖంగా వున్నట్లున్నూ, అని కళా విహీనము లైతే తాము కీడు పొందినట్లున్నూ భావించవలసినదనీ చెపుతారు. భద్రసేనాదుల మరణానంతరం ఆ వృక్షత్రయం కళా విహీనం కాగా, తద్భార్యలు దేవి నారాధించి కృతకృత్యులైనారట. అంటే కళ్యాణపురంలోని వీరి పాతివ్రత్య ప్రభావం కూడ మగలను బ్రతికించడానికి దనికివచ్చిందన్నమాట. ఇందులో చండికావృక్షత్రయ వృత్తాంతం గూడ అద్భుతమే గదా. ధర్మపాలాదులు కంచికి బయలుదేరటోయేటప్పుడు శుభశకునాలూ, దుశ్శకునాలూ వర్ణింపబడినవి.

పాత్రపోషణ

ఈ కావ్యంలో ధర్మపాల పాత్ర మన్నివిధాల మహనీయంగా పోషింపబడ్డది. తమ శెగ్గు చేసిన సూరనాదులను రక్షించుటలోను, శంకరాచార్యునితో వెయ్యము నెఱపి ఆయనను భక్తి ప్రపత్తులతో చూచుటలోను, కుమారులకు—శిల్పులకు కర్తవ్య బోధ సేయుటలోను ఈ పాత్రను కవి చక్కగానూ, ఉదాత్త దైవ ప్రభావ విశిష్ట నాయకునిగాను తీర్చినాడు. ఈ వీర కావ్యంలో రుద్రసేనుడు రెండో రుద్రమూర్తై వీరరసం శాంతని పక్షంలో బాగా వర్ణింపబడ్డది.

(మిగత 7 వ పేజీలో)

యూనివర్శిటీల నిర్వహణ విధానాల పరిశీలనకై అమెరికాలో పర్యటిస్తున్న భారత విశ్వవిద్యాలయాల రిజిస్ట్రారుల ప్రతినిధివర్గ సభ్యులైన శ్రీ కూర్మ వేణుగోపాలస్వామి (ఆంధ్రా యూనివర్శిటీ), డాక్టర్ డి. చక్రవర్తి (కలకత్తా యూనివర్శిటీ) గారలు ఇటీవల న్యూయార్క్‌లోని భారతీయ పత్రికా సంపాదకుడు డాక్టర్ పి. జి. కృష్ణయ్యగారిని కలుసుకున్నారు

"సోక్రెటీస్"

శంకరుని కెప్పుడూ ప్రతియోక్కరితో వాదులాడి శాస్త్రం చెప్పే పనులే బుజాపు చెయ్యాలంటే చాల సరదా. ఇందులో విశేష మేమంటే అతను చెప్పేదాన్లో విశేష మేమీ లేదు. నాన వాళ్ళు చల్లబడుతుంది. చేమంతార్తుల్లో చలి అవుతుంది. ఇదుపంటివి అతను బుజబుజచేసే పనులు.

'ఏనాన్లో ఉడుకే ఎక్కువ' అని ఒకడు శంకరుణ్ణి ఓడించాడు.

'ఎట్లాగని శంకరుడు.

'ఈ నేంపై నీరు బడితే భూమిలోని వేడిమి తగ్గుంది' అని ఆ మిత్రుడు.

'ఏదో ఇంత కాలంలో ఒక్కొక్క మాటు కావచ్చు. చెప్పండి, నీళ్ల సహజ గుణమేమిటి?'

'చల్లదనం'

'అంతే, వాన అంటే నీళ్ల. నీళ్ల గుణం చల్లదనం. కాబట్టి వానొస్తే చల్లబడుతుంది'

రచన
కె. బి. సీతారామయ్య

'భలే, నీవు సాక్రెటీసువయ్యా!' అని అందరు మిత్రులు విగతాళిగ.

అట్లా హేమర్తువులోనే చెచ్చగా హాయిగా ఉంటుందని ఇంకొకపారి ఇంకొక మిత్రుడు.

ఎట్లాగని మన సాక్రెటీసు.

'అప్పుడే జాగ్రత్తగ కప్పుకొని, ఉన్ని దుస్తులు వేసుకొని ఉంటాము గనుక' అని మిత్రుడు.

'తప్పు!' అని సాక్రెటీసు.

'ఎట్లా'

'ఎట్లా! ఉన్ని గుడ్డ లెంచరకు చొరుకుతుంది.

'కొందరికే'

'అంటే, జనసామాన్యము, మృగలోకము ఉన్ని విద్యే గొర్రెలు కూడ ఎలిచే ఎణుకుచు వాచల్సిందే' అని సాక్రెటీసు తన చమత్కారాన్ని తాచే చెచ్చుకొంటూ. అందరూ 'భలే' అంటే అతని కమితానందం. మిగతాని కూడ తెలియు నంతటి మేధావి మన సాక్రెటీసు!

జీవితంలో సుఖమెరుగని మనిషి శంకరు. ఒకవిధంగా పేదరికం. ఇంకోవిధంగా భార్యకష్టపు చూస్తే కాస్త కూడ గొరవంలేదు. పెళ్లయిన కొత్తలో తన భర్తేమో జ్ఞానశిఖ అనుకొంది. అతనితో కాపురము మొదలెట్టగానే అతని తెలివి తక్కువతనం గ్రహించింది. ఏదో చూచి యోచుచేసి తెలిసికొన్నది కాదనిని! అదంతా నాళ్లకు కలదు కదా 'ఇంటూయిషన్' కారణమడిగితే తెలీదు. సత్యాంశమేమో తెలుసు, అట్టి శక్తి. గౌరవమంతా తిరస్కారంగా మారిపోయింది. ఎట్లాగయితేనేం కాపురం జరుగుతూనే ఉన్నది. ఏండ్లూ గడుస్తూ వచ్చాయి. తప్పుదారూ బృహస్పతిగా భావిస్తారనే భ్రాంతోక్తే అతన్ని జీవింపజేసింది.

తాను పేదే అయినప్పటికీ, కాస్త డబ్బుండే వాళ్ల వేస్తం కూడ పట్టాడు శంకరు. కట్టబట్టకూ కూడా చెప్పేవారు. ఒకనాడు స్నేహితులకు సేవాట అడుగుతూంటే అది తప్పని నిరూపించాలని అనుకున్నా డతను.

'తప్పేమిటి—నీవుంటి తప్పు దిద్దే' అని అడిగారు. స్నేహితులకు తెలుసుకదా శంకరు స్వభావము.

'తప్పుకాదా జాడము.'

'జాడమేమయ్యా, అంతా స్నేహితులేకదా అడుగొంటున్నాము.'

'డబ్బుపెట్టి అడుతారా లేదా.'

'దాదు.'

'అయితే డబ్బుపెట్టి అడుతేనే కదా?'

'సరే ఒప్పుకోలేదు. మాట పెరగరదని పెట్టమేనైనా ఉందా? లేదు?'

'పెట్టు మెందుకయ్యా. వెలితి జాడంటు పోవలెను వేల పలుకు [illegible] మొదలెట్టినకూడా! అంటూ తెలిసి తక్కువతనం గ్రహించింది.

సన్నివేశాలన్నీ ఒకటిగా చెప్పలేదా మన ప్రాచీనులు?

'ఆర్వాచీనుల కెందుకయ్యా ప్రాచీనులమాట?'

'వాతే వినండి'

'ఆహా, అలాగే'

'కొన్ని తత్వాలు కాలాతీతములు, సనాతనములు'

'ఓహో!'

''దైవ ప్రార్థన ప్రాముఖ్యాన్ని పూర్వులం చెప్పారా?'

'చెప్పారు'

'ఇపుడూ, మనం చేస్తామా?'

'చేస్తామనే అనుకొందాం'

'పాత మాటని తోసి పారెయ్యలేదే, అట్లే ఇది'

''ఆహాహా! ఎంత బాగా చెప్పావయ్యా—అందుకే కదా నిన్ను సాక్రెటీసనేది'

'ఇంకా ఒక విషయంలో కూడా ఈయన సాక్రెటీసే' అంది ఒక కంఠం వికటంగా.

'ఏ విషయంలోనో అని కొందరన్నారు'

తర్వా తందరూ ఒకర్నొకరు చూసికోవడం, రహస్యంగా ఏమో చెప్పుకోవడం గమనించాడు సాక్రెటీసు. ఇన్నాళ్ల కర్థమయింది అంతా ఎగతాళి! పాపం! బస ఇంకో కారణ మేమిట్రా అనుకుంటూ నిమ్మగ్గా ఇల్లు చేరాడు. చిన్న కూతురు సరళ పుస్తకం పెట్టుకుని చదువుతూవుంది.

'అమ్మేదే' అన్నాడు శంకరు

'ఎవరమ్మ, నాన్న, మీ అమ్మ ఉర్లో లేదే అంది సరళ నవ్వుతూ.

'ఇదేమో కొత్తరకం హాస్యం, మీ అమ్మే దంటే?' అని అడిగాడు శంకరు.

అపుడే ఆ నారీరత్నం వీధివైపు నీళ్లతెస్తూ ప్రవేశించింది. 'ఏమిటండి సరళపైన దర్పం? ఇటీవల ఇల్లే చేరడం లేదు, చేరితే ఇట్లా' అంది సరళ.

శంకరుడికి పట్టలేనంత కోపం వచ్చింది. నాన్న కోల్గోర్వగలుగుతాడు. మనవాడు? 'ఏమే లోపలి కొస్తే లాసముందు ఉరుముతావు?' అన్నాడు శంకరు.

'ఏమీ! ఉరుముతానా? ఎంత మాట? ఏమి సాహసము? ఉరిమెడ మెరవరు మీరా నేనా?' అంటూ బిందె కుక్కింది. నీళ్లెగిరి శంకరు గుడ్డలు, సరళ పుస్తకాలు, అన్నీ తడిసింది.

సరళ నవ్వింది. 'మా పుస్తకంలోని కథ లాగే అయింది.'

'ఏమే అది నీ తల.' అన్నాడు శంకరు.

'ఉరుమడంతో వానకూడా వచ్చిందన్నాను. సాక్రెటీసు కథలో నాన్నా, సాక్రెటీసు భార్య గయ్యాళి గంప.

శంకరు హృదయంలో శూలాలు.

సరళ నీళ్లపైన దెబ్బ!

'నన్ను గయ్యాళంటావా?' అని ఏమేమో వాగింది నువ్వ సాక్రెటీసు భార్య. కాని ఎందుకు కడిమో తెలుసుకోవాలనే ఆపేక్షతో తడిసిన పుస్తకం తుడిచి చదువుకున్నాడు.

ఆ గయ్యాళి గంపను తన భర్త ఎప్పుడు ఇతరులతో మాట్లాడుతూ వుండడం సహించనిదీ, ఎప్పుడూ ఉరుముతూందిగాని, తుదిని ఒక నాడతడు మిత్రుడు మాటాడుతూంటే పైనుండి కుండడు నీళ్లు పైన పోసినదీ, సాక్రెటీసు నవ్వుతూ, ఇన్నాళ్లా ఉరుముతూంటిని నేను నీవాడు ఎర్రిగిరి ఉనింది అన్నీ చదివి నవ్వుతున్నాడు.

అసలా సాక్రెటీసుకూ పుణ్యే తాలుతమ్మాన్ని గ్రహించాడు. ఆ శాంతత్వానా తనకు లేదే అని నొచ్చుకున్నాడు. ఎల్లా తెలిసిని నిచ్చుకున్నాడు కూడా! అంటా తెలిసి తెచ్చుకున్నాడు!

స్థాపితము 1906 హెడ్ ఆఫీసు: ఉడిపి. డి. ఇండియా
THE CANARA BANKING CORPORATION LIMITED.
కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
బ్యాంకింగులో ఉత్తమమైన ప్రతి అంశానికి మీ సమీపమున గల మా బ్రాంచీలలో దేనిలోనైనా దయచేసి సంప్రతించండి
బ్యాంకింగ్‌లో 52 సంవత్సరాల అనుభవంతోను, ఉత్తర హిందూస్తానంలో కలకత్తా యందలి బ్రాంచీతోసహా దేశమంతటా అల్లి బిల్లిగా అల